# సీతారాం




చాలా కాలంబట్టి నాకూ, వైకుంఠ రావుకీ 'హోటల్ బృందావన్'తో బోలెడన్ని సత్సంబంధాలున్నాయి. అందుకని మేం దాని మా హోటలని రిఫర్ చేసేస్తూ నవ్వేసుకుంటూంటాం.

ఈ మధ్య తరుచుగా ఓ టేవేబ్ బాయ్ మా టేబుల్ సర్వ్ చేయడం జరుగుతూంది.

లేత వెలుగుల కళ్ళూ, సన్నని ఎర్రని పెదాలూ, ఒత్తుగా గుమ్మత్తుగా పెరిగి సంరక్షణ నోచుకోని జుట్టూ— సన్నగా, తెల్లగా, చాకులా ఆ కుర్రాడు రాను రాను మాకు పరిచయమౌతూ వచ్చాడు.

ఎప్పుడేనా 'సినిమాకు వెళ్ళిపోయ్' అని ఓ అర్థ రూపాయి మా అంతట మేం ఇవ్వజూపితే, సిగ్గుపడుతూ తల వాల్చేసి చాపలేక చాపలేక చెయ్యి చాపే ఆ సర్వర్ సీతారాంని చూస్తే నాకు జాలి.

వైకుంఠరావు ఇలాంటి వాటిని చాలా ఈజీగా తీసుకుంటాడు.

ఓ ఆదివారం సాయంత్రం మసాలా దోసెకి ఆర్డరిచ్చి కూర్చున్నాం నేనూ, వైకుంఠరావూ, సాగర్.

చాలా కాలానికి కలిశాం కాబట్టి వాళ్ళ హెడ్మాస్టరామరుడి కథలేవో సాగర్ ఇమిటేట్ చేస్తూ చెపుతూంటే సరదాగా నవ్వుకుంటున్నాం.

ఇంతలో-"రెండు ప్లేట్లిడ్లీ సాంబారు బే గొట్టుకురా. మసాలాదోసెలు బాగా కాల్చమని చెప్పు" అన్న మాటకి అటు తిరిగాను.

మసాలాదోసె బాగా కాల్చమని ప్రతి సారీ చెప్పడం నాకు అలవాటు. ఈ పెద్దమనిషికూడా అలా చెప్పడంతో— ఎందుకో తెలియదు గాని— ఎవరా అని మాత్రం చూశాను.

మాసిన గడ్డం, ముంగలాడి మొహం, దువ్వని తలా, మరింతగా మాసిన బట్టలూ, కెంపుల్లాంటి కళ్ళూ, కళ్ళ కింద కొట్టొచ్చినట్లు కనిపించే నల్లటి చారలూ— ఇదీ ఆ శాస్త్రి.

ఆ శాస్త్రి కెదురుగా 'కాస్త పెద్ద వాణ్ణే సుమా, జాగ్రత్త' అన్నట్టున్న మరో మాయని శాస్త్రి.

"ఈ బాబెవరు?" అన్నాడు సీతారాం.

"ఓరెదవా! ఈ బాబెవరో తెలీక పోతే మరెందుకురా నువ్వు ఒతికుంది? ఇక్కడే పుట్టేనావు, ఇక్కడే పెరిగినావు, ఇక్కడే సత్తావు గదా—ఈ బాబెవరో నీకు తెల్దా? మా బాగుందిరోరే! కిష్టి పార్కకాడ— బాపూజీ సారాకొట్టు ఓనర్రా ఈ బాబు. ఎవరనుకున్నావేటి? ఎల్లెల్లు — బే గొట్టుకురా!" అన్నాడా మావుశాస్త్రి.

'అంతటి గొప్పవాణ్ణి నేనే సుమా' అన్నట్లుగా తల ఎత్తి చూసి, చిన్నగా నవ్వేశా డా మాయుని శాస్త్రి.

"వింటున్నావా?" అన్నా న్నేను, వైకుంఠరావుని మోచేత్తో పొడుస్తూ.

"మరంటావ్!" అన్నాడు వైకుంఠ రావు.

మసాలాదోసె లాగిస్తున్నాం హుషారుగా.

"సాంబారిడ్లీ ఏదిరా?" అన్నా డా మాపుశాస్త్రి.

"లేవు." చాలా మెల్లగా వినిపించింది మా సీతారాం గొంతు.

రెండో మనిషికి వినిపించకూడదు సుమా అన్నట్లుంది అతని గొంతు.

'ఈ అమాయకపు గుంటడు అబద్ధ మెందు కాడేస్తున్నాడు చెప్మా' అనుకునే టంతలో—"ఏ ల్లేవు? సాంబారిడ్లీ వే! ఒరే గాడిద కొడకా! నన్నే మస్కా కొట్టేయా లను కుంటన్నా వ్రేటా! ఒరే! నువ్వు కొడుకువేరా, నా అబ్బవి కాదు. నాకు నేర్పకురయ్యా ఈ సావిరంకులు. ఇంద లింతమంది ఆవురావురని తిండాని కున్నాయి గాని మాకే నేన్కేటా సాంబా రిడ్లీలు? ఎదవేషాలు మానేసి తే గ్రాటా. ఎల్లు" అన్నాడు మాపుశాస్త్రి.

"నా కాడ డబ్బుల్లేవు."

"డబ్బు లెందుకురా? జీతంల కోసు కోడేటి మీ రంకుమొగుడు? ఆడేటి మన కుట్టి విప్పియాలా ఏటన్నావా? ఎ్రా! ఎల్లి మర్యాద మీ దొబ్బు కొప్పి."

అప్పటికి మాకు కథ అర్థమయి పోయింది. మా లాంటి మరో నలుగు రైదుగురుకూడా ఈ రసవద్ఘట్టాన్నవ లోకిస్తున్నారు.

సీతారాం వెళ్ళిపోయాడు— మా కేం కావాలో అడిగేసి, "టూ బై త్రీ కాఫీ" అని కేక వేసేసి.

"ఈ లంజకొడుక్కి మా పెద్ద బ్ర తిరుగుడు, బాబూ! నా కడుపున పెడ బుట్టినాడు. ఈళ్ళమ్మ ఓ పాపిష్టి దెండి. నలుగుర్ని కనేసినాది. మంచంల మర్లొగకుండ తొంగున్నాది. దాన్ని సంపి పుట్టినాడు బాబూ ఈ ఎదవ. మా పెద్ద నీలుగుడు. నా వడిగ్గానే నా కొడుకన్న గాడిద కొడు కేటి పెయ్యాల? నిమిట్లమీ దొబ్బు కొప్పియాల. అబ్బ! ఈడు లెక్కలు పెప్తాడు, లెక్కలు. అక్కడికి ఈడి సొమ్మంత నానే తినేస్తన్నట్లు. దొంగనాకొడుకు."

"అంతే మరి" అన్నాడు సారడిపా ఒనరు.

"చూడు చూడు దేశము" అని పాడబోతూన్న వైకుంఠరావు తకీమని

# గోవిందు నరసింహారావు

ఆపేశాడు, కోపంతో మ్రాన్పడి పోతూన్న సీతారాంని చూసి.

చిల్లులు వ్రాస్తున్నాడు సీతారాం నింపాదిగా.

"సాంబారిడ్లేదిరా?" అన్నాడా తండ్రి శాస్త్రి.

"లేవని చెప్పాను గాదా?" నింపాదిగా వినిపించింది మా సీతారాం గొంతు.

"ఏ ల్లేవు?" అంత నింపాదిగానూ అన్నా డా తండ్రి.

"డబ్బులు." చాలా నెమ్మదిగా, తల ఎత్తకుండా, జితుగ్గా అన్నాడు సీతారాం.

"మరంతే నేటయితే?" స్థాయి పెరిగింది.

"నే నేం చేసేది?" భయంగా, చాలా కష్టంమీద ధైర్యాన్ని కూడదీసుకుని అన్నాడు సీతారాం.

"ఎతివానేటయితే?" మరింత ఎక్కింది.

"కాపీ తెప్తానుండు" అనేసి వెళ్ళ బోయాడు.

"ఇలా రా రోపెలి." ఖంగుమంది. చాలామంది దృష్టి లోపడిపోయిం దిసీను. రసవత్తరంగా ఉంది కదా ఈ 'తండ్రి కొడుకుల పోటయిన్' అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళాడు సీతారాం. సిగ్గుతో, అవమాన భారంలో చితికి పోతూ వెళ్ళాడు సీతారాం. గుండెనిండా బాధతో, క్రుంగిపోయే బరువుతో, బెదురు బెదురుగా వెళ్ళాడు సీతారాం. మొట్టమొదట శత్రువుకి చిక్కిన రాజ కుమారుడిలా తల ఎత్త లేకుండా వెళ్ళాడు సీతారాం.

అప్పటి సీతారాం అవమానపు ముద్ద.

ఎంత గ్లాని ఆ పసి హృదయంలో — ఎంతో!

తండ్రి కెదురుగా నించున్నాడు సీతారాం.

ఏ శిక్షదో అమలుచెయ్యి వేగం అని ప్రార్థించేట్లున్నాడు. నన్నురితీసే వేగం, అంతేగాని పది మంది ముందూ ఇన్నిలా అవమానపరిచేకు అని వేడుకునేట్టుగా ఉన్నాడు.

"ఓ పా లిటు మ్రాడ, నాయనా!" అంటూ వేళ్ళతో కొడుకు తల పైన పెరాడు తండ్రి.

ఎత్తలేక, ఎత్తకుండా ఉండలేక తల ఎత్తాడు సీతారాం.

ఆ కళ్ళలో ఎన్ని భయార్త హృదయాం వేదనో, పాపం! ఆపుకోలేని కన్నీటి ప్రవాహంలో అర్ద్రంవుతున్న గుడ్లు. అవకట్టలు కట్టలేక అంసిపోతూన్న కనురెప్పలు - ఎర్రబడుతూన్న పాల్గారు చెక్కిళ్ళు.

అతి ప్రయత్నం మీద తనని తాను సంబాళించుకుంటూ, ముక్కెగబీలుస్తూ, అరచేతులతో కళ్ళను తుడిచేసుకుంటూ నిలబడ్డాడు. నిలబడి, నీళ్ళు నిండిన కళ్ళతోనే పాపం చూశాడు.

అంతే!

అందరం ఒక్కసారి అ అనేంతలోనే సీతారాం చెంప చెళ్ళుమంది.

వైకుంఠరావు ఒక్క ఊపున దూకేసి సీతారాంని పట్టుకున్నాడు.

పక్కనే ఉన్న మరో సర్వర్ మంచి నీళ్ళగ్లాసు అలా జార్చేసి తండ్రిని గట్టిగా బంధించేశాడు.

సారడిపా ప్రొప్రయిటరూ, నేనూ, సాగర్— అలా బొమ్మల్లా నించుండి పోయాం.

కాష్ కౌంటరు దగ్గర్నుంచి పరుగెత్తు కొచ్చాడు ప్రొప్రయిటరు.

ఒక్కసారిగా వాతావరణం స్తంభించింది. కదిలింది. కదిలించింది.

"వదలయ్యా! ఒక్క దెబ్బకి సంపేస్తా నీ గాడిద కొడుకుని. దొంగసంజాకొడకా! నా నడిగితే సాంబారిడ్లీ లేదు గదరా నీకు? డబ్బుల్లేవు గదరా నీకు? ఒరే! మరి సాంబారిడ్లీ నా కక్కర్లేదురా. నీ పేనాలే నాకు గావాలా! వద్యం నాయనా! ఈడి పేణం నీ కవసరంపారేస్తా నాద్యం" అంటూ ఉరికేస్తున్నాడు తండ్రి.

"ఏయ్! సిమ్మాద్రీ! ముందు మనుషులంకి నెలతావా? గెంటించే

> **శిక్ష**
>
> **మనమ్ము చేసే తప్పులకు ఈ లోకంలోనూ, హృదయం చేసే తప్పులకు పై లోకాల లోనూ శిక్ష అనుభవించాలి. కానీ, మనం చేసే తప్పులు రెండూ కలిపే ఉంటాయి గనక ఈ లోకంలోనూ, పై లోకాలలోనూ మనం శిక్ష అనుభవించక తప్పదు.**
>
> —కోజెన్

మంటావా? ఏమిటే గొడవిక్కడ? వెళ్ళు" అని సింహాద్రిని నెట్టేస్తున్నాడు, ప్రొప్రయిటరు. నెట్టేస్తూనే— "కూర్చోండి, సార్. అంతా కూర్చోండి. అదో తాగుబోతువెధవ. వీడో అమాయకపు గుంటడు. ఆళ్ళ కిదెప్పుడూ ఉన్నదే! కొత్తేం గాదు. కూర్చోండి. ఏయ్, నీ్ర్త మొహంబూ! ఇక్కడేం ఇంతా ఇమ్మారం చూసేదానికి లేదు గాని, వెళ్ళి మీ పని జూసుకోండి. సిమ్మాద్రీ! నీ కొడుకు జీతం ఇప్పటికే లాగేసుకున్నాడు. మరో పైసకూడా రాదు. అయ్ నీ కెంటి టిఫినిస్తాడు! అన లాదు తినడం మానేసి, నన్ను బతిమాలుకొని, ఇంటికి తీసుకెళ్తున్నాడు. ఆడి దగ్గరేం లేదు గాని మరింక వెళ్ళు" అని పంపించేస్తున్నాడు ప్రొప్రయిటరు.

"అదిగాదు, చిన్న బాబూ! నా పన్నదది గాదు. నా మాట కొట్టి పారేసం దొక్క పాలిను. ఇన్నాక మన్నేం పెయ్యమం టదే సేత్తాను. మువ్వెందూకుమంటే దూకు తాను. నువ్వు నచ్చిపమ్మంటే సత్తూరు కుంతాను. కాని, ముందల నా దొక్కటం టొక్కటి, ఒక్కటే మాటున్నాదదిను" అని బతిమాలుతున్నాడు సింహాద్రి.

"అలాగేలే తరవాత వింటాను నీ మాటగాని ముందు నువ్వెళ్ళు. అసలే మంచి బిజినెస్ టయిము. అందులో నీ కతలేమిటి? ముందు నువ్వు పదవతలకి" అంటూ ఈ జిడ్డు ఇప్పటికి వదిలించు కుందాం అనే ధోరణిలో నెట్టుతున్నాడు ప్రొప్రయిటరు.

"అగు, బాబూ! తొందరపడిపోకు, బాబూ! ఒక్కసా రిది యినీ, బాబూ! ఈ గుంటగాడిద కొడుక్కి నే నేటవు తాను? జనము నిచ్చిన తండ్రినే గదా! అదొప్పుకుంటావు గదా? నా మాట మీదఆడికి కసింతయినా గౌరవముండాలా, వద్దా! అది చెప్పు. ఉండాలి గదా? నీకూ పిల్లలున్నారు గద, బాబూ? అల్లు నీ మాట కాదంటే నీ కెలా గుంటాది, బాబూ? ఒల్లంత కారం రాసుకున్నట్లుండదా? అగ్గిం తొంగున్న ట్లుండదా? ఒప్పుకున్నావా? మరయితే ఇంకిది యిను. ఈ ఓటేలుకి ఈ పొద్దు నా నొక్కడే ఒచ్చినానా? రానే! నానో పెద్దమనిసితో వచ్చినాను. నీ ఇంటికి పెద్దోడొస్తే నువ్వు మర్యాద సెయ్యవా? నానూ అందుకే ఆ బాబుని ఈ ఓటేలుకి దెచ్చినాను. తెచ్చినాను కదా? అప్పుడు నా కొడుకన్న గాడిద కొడు కేటి పెయ్యాల, బాబూ? నా సెప్పకుండానే టిఫినూ కాఫీ ఒట్టుకొచ్చివ్వాల. అదీ మర్యాద. అది రయితు. నిజమే నంటావా? మరి గుంటడేటి సేసినాడు? ఈ బాబు కాద

నా పరువు దీసేసినాడు. నా మర్యాదని కూని సేసేసినాడు. ఆడు సేసిన ఎదవ పని బాగుందంతావా? ఆ డసలు నా కొడుకేనంతావా? అసలు నలుగురూ ఏటంతారు, బాబూ? ఆడు సేసిందే బాగుందని ఈ పది మందీ పెద్దలు అంతే— నా నీ నిమిట్లోనే నాగావల్లి దూకెస్తాను. మరింక కనిపించకుండా నమ్మారుకుంటాను. లేదూ— ఆడికి తగిన శిచ్చ ఎయ్యండి. మల్లా మరో పాలిలా సెయ్యకుండా ఎముక లిర్చేయండి. నా నద్దను."

"మరి దీనికి సమాధానం మన దగ్గరుండదు కాబట్టి పద పోదాం" అని వైకుంఠరావు లాక్కొచ్చేశాడు.

నాకు మాత్రం సర్ది చెప్పాలనిపించింది.

తరవాత నాలుగైదుసార్లు సీతారాంతో ఆ విషయం ప్రస్తావించాలనిపించి, మళ్ళా అదంతా కెలికి ఆ కుర్రాడికి మనస్తాపం కలిగించడ మెందుకని మానేస్తూ వచ్చాను.

"ఒకరి బతుకుల గురించిన జిజ్ఞాస మన కనవసరం. మన బతుకుల సంగతి మనం చూసుకుందాం" అని వైకుంఠరావు నన్ను మరి అడుగు వెయ్యకుండా చేసేశాడు.

సాయంత్రం అయిదయింది. నేనూ, వైకుంఠరావూ హోటల్ మెట్లెక్కుతున్నాం. శ్రీకాకుళం వీథులు ఆ టైమ్‌లో మాంచి సందడిగా ఉన్నాయి. నాయిస్, న్యూసెన్సుల మధ్య నగర నాగరికత కాబరే డాన్సర్‌లా వర్తిస్తోంది.

మెట్లెక్కుతున్నాం.

రోదలోంచి సాదలాగా లోపల్నుంచి పెద్దగా కేకలు, తిట్లు వినిపించగా ఏమిటా అనే మానవ సహజమైన ఉత్కంఠకొద్దీ కాస్త తొందరగా అడుగు వేశాం.

మూగిన జనం మధ్య రేగిన తలతో, నలిగిన సీతారాం తల వంచుకుని నించున్నాడు.

కళ్ళు ఏడవడం వల్ల కాబోలు ఎర్రనయి వాచిపోయి ఉన్నాయి. మొహం కందిపోయింది. పెదాలు వేదనాతీవ్రతతో వణుకుతున్నాయి.

మనిషి మనిషిలా లేని ఆ సీతారాం నా కళ్ళకు కట్టేస్తున్నా డిప్పుడు.

జంకూ గొంకూ లేకుండా నించున్నాడు సింహాద్రి.

ఆయాసపడిపోతూ, రొప్పుతూ, రొజుతూ, తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నాడు ప్రొప్రయిటరు కృష్ణ.

"సార్! ఏమండి, సార్! వీడో దొంగ గాడిద కొడుకండి. అమాయకపు గుంటడనుకొని మోసపోయాను గాని, సార్,



**పరపోక్తులు**

చిత్రం—డి. పండరి ( కరీంనగర్ )

వీడు ఆ తండ్రిని మించిన దగాకోరు వెధవండి. సార్! ఎవ్వాళ్ళబట్టి సాగుతూందో ఏమో కానుకోలేక పోయాను గాని, యీడో బటాచోరు ఎదవండి. అస లీ వేళకూడా అనుమానించక పోదు న్సార్— నా అదృష్టం బాగుండి గాని. వినండి, సార్. ఆ తండ్రొచ్చాడు, సార్. కొడుకు టేబులుకాడ కూర్చున్నాడు, సార్. తండ్రేటో మెల్లిగా చెప్పాడు, సార్. ఆడు మెల్లి మెల్లి గెల్లి గులాబ్‌జాం తెచ్చాడు, సార్. ఆ తరవాత మసాలాదోసె తెచ్చాడండి. ఇంత గజిబిజిలోనూ యాదాలావంగానే చూశాన్సార్ ఇదంతా. నా కసలు అపనమ్మకం లేదు గదండి. మామూలుగా చూస్తున్నానంతే. తండ్రి కాఫీ తాగేసేడు. కొడుకు బిల్లు తెచ్చి నా కిచ్చేసి, 'నా పేర్న రాసేయండి, సార్' అనేసినాడు. ఎంతని చూద్దును! కళ్ళు జిగ్గుమన్నాయి, సార్! ఆ బిల్లెంత కుందను కుంటున్నారు? ముప్పయి పైసలకుంది, సార్. అనుమానమొచ్చి మళ్ళా జూశాన్సార్. ఏటంతలో అంకెలు మారి పోతాయేటి? ముప్పయి పైసలకే ఉంది. వర్కుకొని లేచేసరికి తండ్రి ఎదుట దాటిపోతున్నాడు. ఇలా రమ్మని పిలిచి కొడుక్కి కబురెట్టాన్సార్. దొంగెదవ. ఆడు రావడమే అదోలాగ వచ్చాడు. నన్ను చూశాడు. నా దగ్గరున్న తండ్రిని చూశాడు. అంతే నీరయిపోయాడు. కొయ్యబొమ్మలా నించుండి పోయాడు. ఏట్రటిదంటే పలకడు. నిజం చెప్పమంటే మాట్లాడ్డు. అసలు మీ రంతా చూస్తున్నారు గద, సార్? ఆడు నోరిప్పినాడా? లేదే! తప్పని ఒప్పేసుకున్నాడా? లేదే! దిక్కుమొహం ఏసుకుని నించుండి పోయాడు. చెప్పకేం గాన్సార్, నాకు పిచ్చి కోపం వచ్చేసింది. నాలుగు తగల్నిచ్చాను గద, సార్. 'ఆడులుకడో మాట్లాడ్డే! అసలిదెవ్వాళ్ళబట్టి జరుగుతుందో ఏటో, సార్. ఇయ్యాళ దొరికిపోయారు. దొంగగాడిదకొడుకా! మరి నా ముందు నిలబడకు. నరికి పారేస్తాను. పో! ముందీ హోటలు దాటి పో! ఛీ! పాపిష్టి ఎదవా! ఎందుకురా నీ బతుకు? ఏట్లో పడి చావరాదా? అడుక్కు తిని బతకరాదా? ఎన్నాళ్ళిలా దొంగ బతుకు బతుకుతావురా? ఎందర్నిలా మోసం చేస్తావురా? నీ తాతగారి సొమ్మనుకున్నావేట్రా? మీ అబ్బ గడించెట్టలేదురా? పో! దరిద్రగొట్టు దొంగరాస్కెల్! మరిక్కడ నిలబడకు." ఆవేశంతో ఊగిపోతున్నాడు, కోపంతో రేగిపోతున్నాడు. ఆగలేక పోతున్నాడు.

కోపంలో తన్ను తాను మరిచిపోయిన కృష్ణ సీతారాంని మెడ బట్టుకుని గెంటేస్తూంటే—ఆ కుర్రాడు, సీతారాం సగం చచ్చి, అన్నీ చంపుకొని, అతడి కాళ్ళమీద పడిపోయి, వాటిని పట్టేసుకుని, ఒకటే ఏడుపు, ఉప్పెనగా. ఆపుకోలేక పోతున్నాడు. ఎక్కిళ్ళెక్కిళ్ళుగా ఏడ్చేస్తున్నాడు. ఏడ్చేస్తూనే— "సార్! ఇంతకు ముందెప్పుడూ ఇలాటి పని చెయ్యలేద్సార్. నన్ను నమ్మండి, సార్! అదీ ఈ రోజా చెయ్యకపోదున్సార్! మీ సొమ్ము తిని మా ఇంటిల్లిపాదీ బతుకుతున్నాం, సార్! మీ కంట్లోనే కారం కొట్టే నీచుణ్ణి కాను, సార్! సార్! ఇక్కడ పనిలో చేరినకాణ్ణుంచి ఈ పాడు పని చెయ్యమని మా అయ్య బలవంతం చేస్తున్నాడు, సార్. అలా చేయడం లేదని చితగ్గొట్టేస్తున్నాడు, సార్! పనికిరాని వెధవనీ, పిరికివెధవనీ, తన కడుపుని చెడపుట్టావనీ—అలా తిడుతూనే ఉన్నాడు, సార్. కాని, దొంగని చేయడానికి మనసు రాక, తిన్న ఇంటివాసాలు లెక్కపెట్టడం చేతకాక, అన్నీ భరిస్తూ వచ్చాను, సార్. తాగొచ్చినప్పుడు, మంచం మీంచి లేవలేక తీసుకు చస్తున్న మా అమ్మని, ఇంకా కళ్ళు తెరవని చిన్నపిల్లడు మా తమ్ముణ్ణీ అందర్నీ వరస పెట్టి బాదినా నోరెత్తకుండా భరిస్తూ వచ్చాను, సార్. నేనేం గొప్పోణ్ణికాను, సార్. కాని, నన్ను నమ్మండి సార్. దొంగని మాత్రం చెయ్యద్దని మా అమ్మ ఏడుస్తూ చిన్నప్పుడే చెప్పింది, సార్. కాని, సార్, ఈ రోజు తప్పుని చేశాను, సార్. నాకు తెలిసే చేశాను, సార్. చెయ్యకపోతే చంపేస్తానన్నాడు, సార్, మా నాన్న. నన్ను చంపేస్తాడని కాదు, సార్. మా అమ్మనికాదు, సార్. మా చిట్టి తమ్ముణ్ణే చంపేస్తానని బెదిరించాడు, సార్. మా నాన్న సంగతి మీకు తెలీదు, సార్. అన్నంత పనిచేసేస్తాడు, సార్. అందుకనే మా చిట్టితమ్ముడు చావకుండా ఉండాలనే తప్పు బిల్లు రాశాను సార్. మా నాన్న రాయించాడు, సార్. కాని, సార్, మా నాన్న వెళ్ళిపోయాక నిజం మీకు చెప్పేద్దామనే అనుకున్నాను సార్. నిజం సార్. మా తమ్ముడి మీద ఒట్టు, సార్. నన్ను నమ్మండి, సార్. సార్! అంతేగాని నన్ను పనిలోంచి తీసేకండి, సార్. నా ఒక్కడి జీతం మీద అంతా బతుకుతున్నాం, సార్. మా అమ్మ లేవలేదు, సార్. మా నాన్న పెట్టే బాధలు భరించలేక మా పెద్ద తమ్ముడు పారిపోయాడు, సార్. మా చిట్టి తమ్ముడికి పోలియో, సార్. నే నింటికి వెళ్ళేసరికి వాడు ఆశగా చూస్తాడు, సార్. ఓ పకోడీముక్క ఇస్తే చాలు సంతోషంగా చూస్తాడు, సార్. సార్! మా కుటుంబాన్ని బతికించండి, సార్. మా నాన్న చంపేసినా సరే, సార్. మరి భరించలేక నిజం చెప్పేశాను సార్! నన్ను పొమ్మనకండి, సార్. నన్ను పనిలోంచి తీసేకండి, సార్. సార్; సార్! మేమంతా చచ్చిపోతాం, సార్, సార్."

మరి వినలేక, మరక్కడుండలేక, ఆ కుర్రాడి మొహం చూడడానికి మనసు రాక వచ్చేశాం. ★